


# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


## ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలి

**పలు పాఠశాలల ఆకస్మిక తనిఖీ.. జిల్లా విద్యాధికారి గోవిందరాజులు**



పాఠశాలలను తనిఖీ చేస్తున్న జిల్లా విద్యాధికారి

**తెల్కపల్లి,జూన్ 21 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల రాంరెడ్డిపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెల్కపల్లి మండల విద్యా వనరుల కేంద్రం, భవిత విలీన విద్యా వనరుల కేంద్రాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల పట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయా పాఠశాలలకు సంబంధించిన వివిధ రకాల రికార్డులను, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలను, నోటు పుస్తకాలను, ఏకరూప దుస్తులను తప్పనిసరిగా అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచిగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. భవిత విలీన విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న సేవలను గురించి ఐఈఆర్పీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా రోజువారిగ మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థుల సంఖ్యను ప్రధానోపాధ్యాయులు మొబైల్ యాప్ ద్వారా ప్రతిరోజు మధ్యాహ్నం 12 గం.లలోపు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది కాశీనాథ్, వెంకటేష్, ఐఈఆర్పీలు రాజవర్ధన్‌రెడ్డి, బాల్‌నరసింహ పాల్గొన్నారు.

## మాతృ మరణాలను నివారించాలి..

- ప్రసవానంతరం ప్రతి కేసును పరీక్షించాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ బి. విజయేందిర బోయి
- మాతృ మరణాలపై సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 21 ప్రభాతవార్త :** జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా నివారించాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం ఐడిఓసి (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులను, సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. వైద్య చికిత్సలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, డాక్టర్లకు వైద్య సిబ్బందికి సరైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాతృ మరణాలు జరగకుండా నివారించాలని ఆమె సూచించారు. జిల్లాలో 2021,22 సంవత్సరంలో 27, 2022,23లో 11, 2023,24 సంవత్సరంలో 11 మాతృ మరణాలు సంభవించిట్లు, ఈ మరణాలకు ప్రసవ సంబంధ కారణాలు, ఇతర కారణాలతో జరిగినట్లు తెలిపారు. సమీక్షలో మరణాల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు మరణించిన వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ సరైన సమయంలో వైద్యం అందిస్తూ, తీసుకోవాల్సిన పోషకాహారంపై గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు.ప్రసవానంతరం ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలన్నారు. ఇడిడి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏఎన్సీ పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ, అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మాతృ ఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డా. భాస్కర్‌నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన్, మాతా సంరక్షణ కేంద్రం హెచ్ఓడి డా. రాధా, ఐఎంఎ అధ్యక్షులు డా. రాంమోహన్ వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## అదనపు గదులకై నిధులు

**మంజూరు చేసిన యంపి డా.మల్లు రవి**



గద్వాల బీసీ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న ఎంపి మల్లు రవి, జడ్పీ చైర్మన్ సరిత

**గద్వాల ప్రతినిధి జూన్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు తరగతి గదుల కొరతను తీర్చడానికి ఎంపి మల్లు రవి తన నిధుల నుంచి అదనపు గదుల నిర్మాణం కోసం 75 లక్షల రూపాయలు ప్రకటించారు. గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను జెడ్పిచైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ తో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి ఆకస్మిక తనిఖీ చేశారు. అదనపు గదుల నిర్మాణకై స్కూల్‌కు – మిగతా4లో..

## గ్రామాల్లో ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 21 ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో శుక్రవారం యశోద ఆసుపత్రి వారి వైద్యుల సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ – మిగతా4లో..

## నిత్య జీవితంలో ఒక భాగం యోగ..

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



యోగ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జూన్ 21 ప్రభాతవార్త :** యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలి అని శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అయిష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ సనాతన కాలం నుండి భారత దేశంలో ప్రతిరోజు మన భారతీయులు చేసే యోగా ఆసనాలు నేడు ప్రపంచ ప్రాచుర్యం పొంది ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నిత్యం యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగా చేసే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారు నిత్య జీవితంలో చేసే పనుల్లో చాలా చురుకుగా ఉంటారని అన్నారు. గర్భిణీలు యోగా చేయడం ద్వారా సుఖ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్లు చెపుతున్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్యజీవితంలో యోగా భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపిక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి పెద్ద పద్ద యూనివర్సిటిల్లో చదవాలని లోక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులను సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక యుగంలో మానసిక ఒత్తిడి, ప్రతి ఒక్కరూ లేచినప్పటి నుండి ఉరుకులు పరుగులతో పనిచేస్తుంటారని తద్వారా ఆరోగ్యం త్వరగా కోల్పోచే ప్రమాదం ఉంటుందన్నారు. అందువలన ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో వారు మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అనంతరం దాదాపు 40 నిమిషాల పాటు యోగాసనాలు చేవారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నేషన్ కోచ్, వనపర్తి డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుగుణ, ప్రెసిడెంట్ రాంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొని యోగా చేశారు.



యోగ ఆసనాలు చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



యోగా దినోత్సవంలో పాల్గొన్నా జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

## పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

**ఈనెల 24 నుండి 29 వరకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌లు గ్రేడ్ 2, జూన్ 30 నుండి జులై 4 వరకు డివిజనల్ అకౌంట్స్ అధికారుల పరీక్ష**

**సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు**

**ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్టుమెంట్ అధికారులు, గుర్తింపు అధికారులకు అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2, డివిజనల్ అకౌంట్స్ అధికారుల పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ఈనెల 24 నుండి 29వ తేదీ వరకు జరగనున్న ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షతో పాటు, ఈనెల 30 నుండి జులై 4 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డైరెక్టరేట్ ఆఫ్ వర్క్స్ అండ్ అకౌంట్స్‌లో వర్క్స్ గ్రేడ్ 2) నియామక రాత పరీక్షను పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్టుమెంటల్ అధికారులు, గుర్తింపు అధికారులకు పరీక్ష నిర్వహణపై శిక్షణా అవగాహన సమావేశం నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా ప్రశాంత – మిగతా4లో..

## దేవరకద్రకు డిగ్రీ కళాశాల మంజూరు..

**నెరవేరిన దేవరకద్ర నియోజకవర్గ విద్యార్థుల దశాబ్దాల ఆకాంక్ష**

**ఇచ్చినమాట నిలబెట్టుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి**



జీఓ కాపీని అందుకుంటున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 21 ప్రభాతవార్త :** గత ఎన్నికల సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చినహామీని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. ఈ విద్యా సంవత్సరం (2024,2025)లోనే దేవరకద్రకు డిగ్రీ కళాశాల మంజూరు చేయించి, విద్యారంగం పట్ల తనకున్న చిత్తశుద్దిని చాటుకున్నారు ఎమ్మెల్యే జిఎంఆర్. గతంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా దేవరకద్ర నియోజకవర్గంలో ఎన్నికల నినాదంగా మిగిలిపోయిన డిగ్రీ కళాశాలను మంజూరు చేయించి ఈ ప్రాంత విద్యార్థుల కలను నెరవేర్చారు. రాష్ట్ర సచివాలయంలో డిగ్రీ కాలేజీ అనుమతులకు సంబంధించిన జిఓ కాపీని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే అందుకున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి, డిగ్రీ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, ప్రభుత్వ సలహాదారులు వేంనరెందర్‌రెడ్డికి, అధికారులకు, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ జిల్లా నూతన ఎస్పీగా తోట శ్రీనివాస రావు



జిల్లా నూతన ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన తోట శ్రీనివాస్ రావు

**గద్వాల్ ప్రతినిధి ,జూన్ 21 ప్రభాతవార్త :** జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన తోట శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో భాధ్యతలను స్వీకరించారు .ఇట్టి కార్యక్రమం లో ముందుగా నూతన ఎస్పీ కి జిల్లా డిఎస్పీలు సత్యనారాయణ ,నరేందర్ రావులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు .అనంతరం ఎస్పీ కి ఏ ఆర్ పోలీస్ అధికారులు గౌరవ వందనం ఇవ్వడం జరిగింది. 2007 బ్యాచ్ గ్రూప్ 1 అధికారిగా నియమితులై పాడేరు ,జనగామ లలో డి.ఎస్పీ గా విధులు నిర్వహించారు నందిగామ కృష్ణ జిల్లా కొత్తగూడెం లలో ఒఎస్ డిగా విధుల నిర్వహించారు అదనపు ఎస్పీగా ప్రమోషన్ పొంది స్టేట్ ఇంటల్లిజెన్సీ విభాగంలో విధులు నిర్వహిస్తూనే ఎస్పీ గా ప్రమోషన్ పొందారు .ఎస్పీగా స్టేట్ ఇంటల్లిచెన్సీ విభాగం లో, గవర్నర్ దగ్గర ఏడిసిగా విధేలు నిర్వహించారు అనంతరం 2013 సంవత్సరంలో ఐపీస్ గా ప్రమోషన్ పొంది సిఐడి లో,సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ గా విధులు నిర్విహించారు .బాలానగర్‌లా ఆర్డర్ డీసీపీ గా విధులు నిర్వహిస్తూ బదిలీ లో భాగంగా జిల్లా ఎస్పీగా నేడు బాధ్యతలు స్వీకరించారు .అనంతరం జిల్లాలోని ఇన్స్పెక్టర్ అధికారులు ,ఎస్సైలు జిల్లా ఎస్పీని కలిసి పుష్ప గుచ్చలు అందజేశారు .

## అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



గ్రామాభివృద్ధి కమిటీతో కలిసి గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రాథమిక పశువైద్య శాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**అచ్చంపేట, జూన్ 21 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి క్రింద మంజూరైన నిధులను చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌లు అధికారులకు సూచించారు. శుక్రవారం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధి పనులపై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో అధికారులతో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్ధేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవేంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమునాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహ జ్యోతి పథకం క్రింద దారిద్ర రేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని తెలిపారు. మిషన్ భగీరథ క్రింద ప్రతి ఇంటికి మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై, అటవీశాఖ భూముల్లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పశువైద్యశాల, బీసీ కమ్యూనిటీ హాల్, గ్రంథాలయం భవన్, గ్రామ పంచాయతీ భవనం ఆధునీకరణ, ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి, మహిళా సంఘాల భవన నవీకరణ మరమ్మత్తులు, గ్రామంలో అధునాతన ఎల్ఈడీ విద్యుద్దీపాలు, రోడ్డు వెంట పాదాచారుల పుట్ పాతల నిర్మాణం, నూతన బస్టాండ్ నిర్మాణం, చిన్న పిల్లల పార్క్ ఏర్పాటు, రైతు వేదిక ఆధునీకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణం, పాలశీతలీకరణ కేంద్రం, వంగూరు నుంచి జూపల్లి వరకు నూతన బీటీ రోడ్డు, కొండారెడ్డిపల్లి పాఠశాల నుంచి 765 జాతీయ రహదారి వరకు బీటీ రోడ్డు, కొండారెడ్డిపల్లి నుంచి జంగారెడ్డిపల్లి వరకు రోడ్ల నిర్మాణం, వంగూరు మండల అధికారుల కార్యాలయ కాంప్లెక్స్ నూతన భవనం, కొండారెడ్డిపల్లి గ్రామం నుంచి కెనాల్ వరకు 11 కె.వి. విద్యుత్ వైర్లను మార్చడం, నూతన 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాట్లు, గ్రామంలో గృహల మంజూరుకై అర్హులైన లబ్దిదారులను గుర్తించడం, కెనాల్ మరమ్మత్తు పనులు, వ్యవసాయ ఉత్పత్తులకు కావాల్సిన గోడౌన్ నిర్మాణం, కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టాల్సిన వివిధ శాఖల ద్వారా నిర్మాణాలకు కావాల్సిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. కొండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జి.వి.రమేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి జూన్ 21 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ్ సురభిని శుక్రవారం తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే, శాలువతో ఘనంగా సత్కరించిన వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు అంబటి స్వామి, పవన్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని



అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించే విధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు అధికారికంగా సర్క్యులర్ జారీ చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు డి. రవిప్రసాద్, కే ఆంజనేయులు, కే హుస్సేన్, కార్యదర్శులు కె.శేఖర్, సాయిరాం, శివన్న, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు ఎంపికలు ప్రారంభం

**మక్తల్,జూన్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని మూడు క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం ఏర్పాటు చేసిన క్రీడా పాఠశాల ఎంపికలను జిల్లా క్రీడల అధికారి వెంకటేష్‌శెట్టి శుక్రవారం మక్తల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. స్పోర్ట్స్ కోటలోనూ భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలకు ఎంపికయ్యే



అవకాశం ఉందన్నారు. ఈసందర్భంగా మక్తల్ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 50 మంది బాల బాలికలకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి, తదుపరి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ బి. గోపాలం, పీఈటీలు అమ్రేష్, రమేష్, ఉపాధ్యాయులు రవికుమార్, దీప, రాజన్న, సాయినాథ్, ఆంజనేయులు, ఆనంద్ పాల్గొన్నారు.

## యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

**ఆత్మకూర్ జూన్ 21 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతి ఒక్కరూ యోగా సాధన ద్వారానే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని పలువురు ప్రముఖులు వెల్లడించారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజు పలు ప్రైవేట్ పాఠశాలలు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కార్యాలయాల లో ప్రత్యేకంగా యోగాడేను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా గురువులో చెప్పిన ప్రకారం



ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని అనుసరిస్తూ యోగాలు నిర్వహిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి రోజువారి కార్యక్రమంలో భాగంగా యోగాను నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని పలువురు విజ్ఞప్తి చేశారు పట్టణంలోని ఎన్వి రామన్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన యోగాడే కు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసే కార్యక్రమంలో పాఠశాల కరస్పాండేంట్ ఎం.వి శ్రీధర్ గౌడ్ అండ్ సి శ్రీధర్ గౌడ్ తదితరులు విద్యార్థులకు యోగ విషయాలను సంపూర్ణంగా వివరించారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి:ఎంపీడీఓ శ్రీనివాసరావు

**వీపనగండ్ల జూన్ 21 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని ప్రభుత్వ పాఠశాలలో పెంచాలని వీపన గండ్ల ఎంపీడీఓ శ్రీనివాసరావు ఉపాధ్యాయులను కోరారు గురు వారం నాడు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ప్రార్ధ న సమయానికి హాజరై ఎంపీడీ ఓ శ్రీనివాసరావు, మండల వి ద్యాధికారి లక్ష్మణ్ నాయక్ పాఠ శాలను సందర్శించారు. అనం తరం ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థుల హాజర్ శాతాన్ని



పెంచే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే జెడ్పిహెచ్ఎస్ కల్వరాలలో ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ మొక్క ప్రాముఖ్యతను తెలియజేసి విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. యోగా చేయడం వలన విద్యార్థులలో మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తూ జ్ఞాపిక శక్తిని పెంచే విధంగా ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజావర్ధన్ చారి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, భాస్కర్, శివుడు, వరలక్ష్మి, శిరీష, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రొ॥ జయశంకర్‌కు ఘన నివాళి

**బాలానగర్,జూన్ 21 ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ప్రొ॥ జయశంకర్ ఎన్నో త్యాగాలు చేశారని పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన



చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించిన సిద్ధాంతకర్త ప్రొ॥ జయశంకర్‌సార్ అని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బాలానగర్ మండల విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## యోగా వలస ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తుంది ప్రిన్సిపాల్ ఎం రమేష్ లింగం

**మల్దకల్ జూన్ 21 ప్రభాతావార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో ఎస్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం రమేష్ లింగం యోగా వలస కలిటి ఉపయోగాలను వివరిస్తూ ఒక అంశంపై ఏకాగ్రత పెరగడానికి యోగాసనాలు చాలా



ఉపయోగపడతాని అదేవిధంగా యోగా వలస మంచి ఆరోగ్యం సిద్ధిస్తుంది కావున విద్యార్థులు ప్రతి ఒక్కరూ సూర్యోదాయం కన్నా ముందు లేచి యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు అదేవిధంగా ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యూనిట్-1 రామాంజనేయులు గౌడ్ విద్యార్థులకు ప్రాణాయామం మొదలగు కొన్ని ఆసనాలు వేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింలు అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, తిమోతి శ్రీనాథ్ జయరాం ఇఫ్తికర్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక, శారీరక ఆరోగ్యకర మార్పులకు వారధి యోగ

**మక్తల్ టౌన్,జూన్ 21 ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగ దినోత్స వం సందర్భంగా మక్తల్ బాలుర ఉన్నత పాఠశాల, దాసరిదొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మక్తల్ బాలుర ఉన్నత పాఠశాలలో, దాసరిదొడ్డి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల ఉపాధ్యాయ బృం దం విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో యోగా సనాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతీయ యోగ విశిష్టతను, ఆవశ్యకతను విద్యార్థినీ, విద్యార్థులకు వివరిస్తూ సంప్రదాయ భారతీయ యోగ ఇప్పుడు విశ్వవ్యాప్తమైందని దేశస్తులతో పోటీ పడుతూ విదేశీయులు కూడా ఆరోగ్య యోగ కోసం తపిస్తున్నారని అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాల్లో మమేకమైన ఆసనం. ఇప్పుడు ఆరోగ్యార్థుల పాలిట శాసనంగా మారిందని, ఈ నేపథ్యంలో మనవాళ్లే కాకుండా పాశ్చాత్యులు కూడా యోగ సాధన కోసం మేము సైతం అంటూ యోగ మార్గానికి జై కొడుతున్నారని అన్నారు. దేహానికి ధ్యానం లాంటిది యోగ అని ఒక్కో ఆసనం శరీరానికి ఒక్కో అవయవానికి ఆరోగ్యాన్ని, ఉత్తేజాన్ని అందిస్తుందని, యోగలోని విభిన్నమైన బ్రీథింగ్ టెక్నిక్స్ శారీరక, మానసిక ఉపశమనాన్ని కలిగిస్తాయని నిత్య జీవనంపై ఎంతో ప్రభావం చూపిస్తుందని అన్నారు. యోగాస నాలు యవ్వనత్వాన్ని కాపాడుతూ చర్మాన్ని సున్నితంగా ఉంచడం తో పాటు ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని దృష్టి కేంద్రీకరణ, మానసిక నిలకడ సమతుల్యతలో యోగ మంచి ప్రభా వాన్ని చూపిస్తుందని ప్రాణాయామం, శ్వాస వ్యాయామాలు చేయ డం వల్ల యోగ ఆనందమయ జీవితానికి వారధి అవుతుందని అన్నారు. కార్యక్రమం లో పాఠశాల ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు అనిల్‌గౌడ్, దాసరిపల్లి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యా య బృందం రవిందర్‌రెడ్డి, విదుర్‌కుమార్, రామ్‌కిరణ్, వరుణ్‌కు మార్, మారుతి, మహేశ్వరి పాల్గొన్నారు.





యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

### యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**చిన్నచింతకుంట,జూన్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, విహెచ్‌పి శంకరయ్యలు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగాను ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ యోగా, ప్రాణాయామం, ధ్యానం దినచర్యలో భాగంగా చేసుకుని ప్రతిరోజూ నిర్వహిస్తే మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు యోగాసనాలను వేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రుడు, శేఖర్, వెంకటేష్, శంకర్, శివ, విహెచ్‌పి నాయకులు శంకరయ్య, శ్రీనివాసులు, నరసింహులు, మధు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**తెల్కపల్లి,జూన్ 21 ప్రభాతవార్త :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగా నిర్వాహకులు ఎర్రగిన్నెల రవికుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ ప్రాంగణంలో, ఎస్ఆర్ పాఠశాలలో విద్యార్థులు యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ అనేది మానవ జీవితానికి నిత్య ఆచరణ ప్రక్రియ అని దీనిద్వారా వ్యక్తి శారీరక, మానసిక, భౌతిక, నైతిక ఆధ్యాత్మిక విషయాలలో ఉన్నతి సాధించి మానసిక వికాసానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కులమతాలకతీతంగా నిత్యం యోగ సాధన చేయాలని కోరారు. అనంతరం యోగాసనాలు, ప్రాణాయామం, ఉపయోగము వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో యోగా నిర్వాహకులు సంఘీశెట్టి చంద్రశేఖర్, రవికుమార్, సాయిబాబు, ఉమాపతి, వెంకట్‌రెడ్డి, ఎస్ఆర్ పాఠశాల ఛైర్మన్ భరతసింహారెడ్డి, ప్రెసిడెంట్ రాజు, వైస్ ప్రిన్సిపల్ ఉదయ్ శ్రీ, గ్రామ యువకులు పాల్గొన్నారు.



యోగాసనాలు నిర్వహిస్తున్న విద్యార్థులు





పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

# అంగన్వాడీ టీచర్లకు యాప్‌లపై అవగాహన ఉండాలి...

### జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారి సుధారాణి...

**గద్వాల ప్రతినిధి జూన్ 21 ప్రభాతవార్త :** ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ పోషన్ ట్రాకర్ ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆస్పిరేషనల్ బ్లాక్ గట్టు మండలం అంగన్వాడీ టీచర్లకు పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ యాప్‌లలో అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అంగన్వాడి టీచర్లు అందరూ పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ యాప్‌లపై అవగాహన కలిగి ఉంచాలని , రోజువారి కార్యక్రమాలను యాప్‌లో నమోదు చేయాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇండికేటర్స్ ఖచ్చితంగా పురోగతిని పెంచే విధంగా కృషి చేయాలని, ఇండికేటర్లపై చాట్ల ద్వారా సెంటర్ యొక్క ప్రగతిని బట్టి టీచర్స్ కి గ్రూప్ డిస్కర్షన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం రోజు వారి నివేదికలను తప్పనిసరిగా యాప్‌లలో నమోదు చేయాలని సిడిపిఓ కమలాదేవి అన్నారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమలాదేవి, డి డబ్ల్యూ ఓ ట్రైనింగ్ శిక్షకులు రఘు, కళ్యాణ్, సూపర్వైజర్లతో పాటు ఏబిపి కోఆర్డినేటర్ ఆఫ్సర్ పాల్గొన్నారు.





అంగన్వాడీ టీచర్‌లతో మాట్లాడుతున్న సుధారాణీ

## ఘనంగా ప్రొ॥ జయశంకర్ వర్ధంతి

**మక్తల్ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ జాతిపిత ప్రొ॥ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్వగృహంలో ఘనంగా జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పి. నరసింహాగౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎ. మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు మాట్లాడుతూ ప్రొ॥జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో కీలకపాత్ర పోషించడం జరిగిందని చెప్పారు. వారి ఆలోచన విధానాలను అనుసరిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. వారి ఆశయ సాధనల కోసం పది సంవత్సరాల పరిపాలనలో వారి స్ఫూర్తి తోనే బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కొనసాగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్, మొగిలప్ప, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్‌కుమార్‌గౌడ్, జుట్ల శంకర్, రాజు, గార్లపల్లి నరసింహారెడ్డి, సాగర్, గుడిగండ్ల అనిల్‌కుమార్, నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రొ॥ జయశంకర్ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం

## ముసలి దాడిలో గొర్రెల కాపరికి గాయాలు భయాందోళనలో గ్రామస్తులు

**ఆత్మకూర్ జూన్ 21 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మూల మల్ల గ్రామ సమీపంలో గల కృష్ణనది బడ్డున శుక్రవారం రోజు కానాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు ముసలి దాడిలో తీవ్రంగా గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు గొర్రెలు మేసేందుకు మూలమల్ల గ్రామా శివారులో గల జమ్ములమ్మ దేవాలయ పరిధిలో గొర్రెలను మేపుతుండగా తన గొర్రె పిల్లను కాపాడుకునేందుకు ఆంజనేయులు ప్రయత్నించిన సందర్భంగా ముసలి ఆంజనేయులుపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు వెంటనే చుట్టుపక్కల వారు గమనించి ఆంజనేయులను ముసలి బారినుండి రక్షించి వెంటనే ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు గత రెండు మూడు నెలలుగా నదీ పరివాహక ప్రాంతాలైన నందిమల్ల మూలమల్ల జూరాల తదితర గ్రామాల పరిధిలో ముసల్లో సంచరిస్తున్నాయంటూ ఆయా గ్రామాల ప్రజలు అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేసినప్పటికి ముసలను పట్టుకునే ప్రయత్నం చేయకపోవడంతోనే శుక్రవారం రోజు ఆంజనేయులు తీవ్ర గాయాలపాలయ్యాడు అంటూ ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శల వర్షం గుప్పుతున్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలలోనే కాకుండా అమరచింత పెద్ద చెరువులో కూడా ముసలి సంచరిస్తుందంటూ మత్స్య కార్మికులు అటవీశాఖ అధికారులకు స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినప్పటికి ముసలను పట్టుకునేందుకు ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించి నది పరివాహక ప్రాంతంలో ముసల్లు సంచరించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



ముసలి దాడిలో గాయపడిన ఆంజనేయులు చికిత్స నిర్వహిస్తున్న వైద్య బృందం

## పరిశుభ్రతను పాటించి సహకరించండి మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి

**ఆత్మకూర్ జూన్ 21 ప్రభాతవార్త :** పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రజలు పరిశుభ్రతను పాటించి ఆరోగ్య తెలంగాణకు సహకరించాల్సిందిగా మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు శుక్రవారం రోజు పట్టణంలోని పదవ వార్డులో డ్రైడే సందర్భాన్ని పురస్కరించుకొని మురుగు కాలువలను శుభ్రం చేసి రోడ్లను శుభ్రపరిచారు పచ్చదనం పరిశుభ్రతను పాటిస్తేనే ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా రక్షించుకొగలిగిన వారు అవుతారని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ తబస్సుం బేగం పోషణ శ్రీనివాసులు చిన్నయ్య తదితరులతో పాటుగా పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో రోడ్లను శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

### చెంచు మహిళ చిత్రహింసలపై

## చర్య తీసుకోవాలి : గీత

**అమరచింత జూన్ 21 ప్రభాతవార్త :** అమరచింత కొల్లాపూర్ మండలం మొలచింతపల పల్లిలో చెంచు మహిళను అమానవీయంగా చిత్రహింసలకు గరిచేసి నిందితులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీతమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆమె పొలాన్ని కౌలుకు తీసుకున్న రైతులు వెంకటేశ్వర్లు, శివుడు, శివమ్మ తదితరులు అదే పొలంలో పనిచేసేందుకు చెంచు మహిళను కూలీగా పెట్టుకున్నారని తెలిపారు. కొన్ని రోజులుగా పనికి రాకపోవడంతో చుక్కాయపల్లిలో ఉందని తెలుసుకొని వెళ్లి కిడ్నాప్ చేశారన్నారు. గ్రామానికి తెచ్చి కట్టేసి అమానవీయంగా వివస్త్రను చేసి కట్టేసి కంట్లో, మర్మావయంలో కారం పెట్టి, దారుణంగా కొట్టి చిత్రహింసలు పెట్టారన్నారు. వారందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కేసులో ఇంకా కొందరు ఉన్నారని పోలీసులు అనుమానిస్తున్నారని పూర్తి విచారణ జరిపి అందరిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**అమరచింత జూన్ 21 ప్రభాతవార్త :** వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమరచింత మున్సిపల్ చైర్పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డులో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వానాకాంలో ఈగలు దోమలు పడకుండా తమ ఇంటీలో ఉన్న నీటి నిల్వలను ఉంచుకోకుండా రోజువారీగా పారదోలలని ఆమె ప్రజలను కోరారు. దోమలు, ఈగలు వల్ల మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు జాగత్తగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మండల హెల్త్ సూపర్వైజర్, సురేందర్ గౌడ్, ఒకటో వార్డు కౌన్సిలర్స్, లక్ష్మీ వెంకటేష్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం



యోగా చేస్తున్న పెద్దలు, విద్యార్థులు

**మాగనూరు,జూన్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మాగనూరు, కొత్త పల్లి గ్రామంలో యువకులు, పెద్దలు యోగా దినోత్సవం సందర్భంగా యోగా సనాలు వేశారు. అదేవిధంగా మాగనూరు మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో యోగ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ మహేశ్వరి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రపంచ వ్యాప్తంగాయోగా దినోత్సవం జరుపుకుంటున్నప్పటికి భారతదేశంలో యోగా కు భారత్ చాల విశిష్టమైన స్థానం ఉందని యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక,ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకో వడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెబుతున్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళ నను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని యోగా గురువులు చెబుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలతో యోగాసనాలు



**మక్తల్,జూన్21 ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మక్తల్ మండలంలోని జక్లేర్‌లో ఎంపిడిఓ గోవిందరావు ఆధ్వ ర్యంలో ఉపాధి హామీ కూలీలతో యోగాసనాలు వేయించారు నిత్య జీవితంలో యోగా ప్రాధాన్యత, అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలకు వివరించారు. ప్రతిరోజు, ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలని ఆయన అన్నారు. అనంతరం 167వ జాతీయ రహదారికి ఇరువైపులా హరితహారం కోసం ఉపాధి కూలీలతో గుంతలను తవ్వించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు ఎస్పీ చేసిన సేవలు మరువలేనివి



బదిలీపై వెళ్తున్న ఎస్పీ రితిరాజ్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్న డా.ప్రేమ్‌కుమార్

**ఇటిక్యాల,జూన్21 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్పీగా రితి రాజ్ విధి నిర్వహణ సేవలు మరువలేనివని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ అన్నారు. రెండు రోజుల కిందట జిల్లాల ఎస్పీల బదిలీలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్ బదిలీపై వెళ్తుండగా వీడ్కో లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో డా. ప్రేమ్‌కుమార్ బదిలీపై వెళ్తున్న ఎస్పీ రితిరాజ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా శాంతిభద్రతల విషయంలో బాగా పని చేశారని అలాగే చని పోయిన పోలీసు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వచ్చేలా చేశారని పోలీస్ కుటుంబంలో బాగా చదివే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారని, అంతే కాకుండా మానవతా దృక్పదంతో చాలా విలువైన సేవలందించారని డిపార్టు మెంటులో ఎంతో నిబద్ధతతో పని చేస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకుని, సమస్యలనుపరిష్కరించారని,భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరో హించాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ ఆకాంక్షించారు.

## గురుకులలో బ్యాంకింగ్ పట్ల అవగాహన




సైబర్ నేరాలు, బ్యాంక్ లావాదేవీల గరించి అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**కొత్తకోట జూన్21 ప్రభాతవార్త:** కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశా లలో శుక్రవారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ ఖాతా లపై, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా వనపర్తి జిల్లా క్రైమ్ ఎస్సై అంజాద్, ఎల్‌డిఎం, శ్రీనివాస్, ఎస్‌పిటిసిఎఫ్‌ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆంజనేయులు, గురుకుల ప్రిన్సిపాల్ మాలతీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బ్యాంక్ రుణాలు లావాదేవీలు ఖాతాదారులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా ఉండాలని కోరారు. బ్యాంక్ డిపాజిట్ అభద్రతల తొల గింపు మొదటి అడుగు బ్యాంక్ వైపు డిపాజిట్ ఖాతాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలపై,బ్యాంక్ దోపిడీ తదితర వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. ముఖ్యంగా మహిళలు సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ అంబికా, శశికల, శివుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ

**భూత్పూర్,జూన్ 21,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకుడు సైఫ్ జన్మదిన వేడుకలు శుక్రవారం అమిస్తాపూర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.తన పుట్టిన రోజును పురస్కరించుకుని తాను చదివిన పాఠశాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు దయానంద విద్యా మందిర్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.పుట్టినరోజు సంద ర్భంగా గ్రామస్థులతో పాటు చిన్నారులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఆర్‌ఎంపీ పాష,యువజన నాయకులు ఇంతియాజ్,రహమతుల్లా, జహంగీర్ బాబా,మున్ను,అస్రఫ్,మహ్మద్ కలీం,సుమేర్,ఇనాయత్,ఇమ్రాన్, సోహెల్,అయాజ్,మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# యోగ చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**● ప్రముఖ యోగా గురూజీ శ్రీశివానంద ఆచార్య**

**కొత్తకోట జూన్21 ప్రభాతవార్త:** యోగ చేయండి ఆరోగ్యాన్ని కాపాడు కోండని ప్రముఖ యోగా గురూజీ శ్రీ శివానంద ఆచార్య అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తకోట పట్టణంలోని శిశ గార్డెన్‌లో కొత్తకోట వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో సంయుక్తంగా అంత ర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని తొమ్మిది సమూహాలు వాకర్స్ అసోసియేషన్ లు అందరూ కలసి దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కు చెందిన ప్రముఖ యోగా గురూజీ శ్రీ శివానంద ఆచార్య ముఖ్య అతిథిగా పాల్గొని యోగ విశిష్టతలను ఉపయోగాలు తెలుపుతూ పాల్గొ న్న వారి చేత పలు రకాల ఆసనాలు వేయించి, ప్రాణాయామము, ధ్యాన్యం చేయించారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ యోగా కేవలం శరీరానికి సంబంధించిందని మన యొక్క మానసిక ఒత్తిడిలకారణంగానే మనిషికి రకరకాల జబ్బులు వస్తున్నాయని తెలి పారు. జబ్బులు ఉన్నాయని శరీరానికి చేసే చికిత్స తాత్కాలికమైందని మన మనసును శుద్ధి చేస్తే జబ్బులు పూర్తిగా నశిస్తాయని అది కేవలం



యోగ గురూజీని సన్మానిస్తున్న సభ్యులు



కొత్తకోటలో యోగ ఆసనాలు చేస్తున్న వాకింగ్ క్లబ్ సభ్యులు

యోగా ద్వారానే సాధ్యమని అన్నారు. మన యొక్క ఆహారపు అలవాట్లు మన ఆలోచన విధానము మార్చుకుంటేనే జబ్బులు దరిదాపులకు చేం వని, రోజు రోజుకు ఆసుపత్రుల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి కానీ రోగాల సంఖ్య తగ్గడం లేదని తెలిపారు. దానికి కారణం మన మనసును శుద్ధి చేసుకోవాలని అప్పుడే మన జబ్బులు తగ్గుముఖం పడతాయని, మన యొక్క ఆహార నియమాలను మార్చుకోవాలని రోజు రెండు పూట లు మాత్రమే తినాలని మనం తినే ఆహారంలో ఉప్పు, నూనె, మసాలా దినుసులు పూర్తిగా తగ్గించాలని కోరారు. వండిన పదార్థాలను తక్కువ గాను ముడి పదార్థాలను ఎక్కువగాను స్వీకరించాలని మనం తినే ఆహా రంలో పళ్ళు, కూరగాయలు ఎక్కువగా ఉండేట్లు చూసుకోవాలని ప్రతి ఒక్కరు రోజు మూడు నుండి ఐదు లీటర్ల నీరు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆయావాకింగ్ క్లబ్అధ్యక్షులను శాలువతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, నిర్వాహకులు ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, స్థానిక కౌన్సిలర్ సంధ్య రవీంధర్ రెడ్డి, శేఖర్‌గౌడ్, భీమకిషోర్, కొండశ్రీనివాస్,మీషెక్, సుభాస్, శివన్నా రాయణ, రవీందర్ గౌడ్, స్టార్ ఆంజనేయులు, నవీన్ రెడ్డి, శ్రీనువాస్ రెడ్డి, మాజీ జడ్పీటీవ్ పిజె బాబు, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# యోగావల్ల మానసిక ప్రశాంతత కలుగుతుంది

**● పదవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య**

**ఇటిక్యాల,జూన్ 21 ప్రభాతవార్త:** ప్రతిరోజు యోగ చేయడం వలన మని షి ఆరోగ్యంగా ఉంటూ మానసిక ఉల్లాసాన్ని పొందుతూ ప్రశాంతత కలుగుతుందని ప్రతిరోజు దినచర్యలో భాగంగా యోగా చేయడం అల వాటు చేసుకోవాలని పదవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య అన్నారు. శుక్రవారం ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా మండల పరిధిలోని ఎర్రబెల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పరేడ్ గ్రౌండ్‌లో యోగాసనాలు నిర్వహించారు. అంతేకాక ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతీ టెక్నో పాఠశాలలో యోగా డేను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు



సరస్వతి పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



యోగాసనం నిర్వహిస్తున్న కమాండెంట్ సాంబయ్య, సిబ్బంది

పలు యోగాసనాలు నిర్వహించారు. విద్యార్థులకు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మాస్టర్ కొండారెడ్డి విద్యార్థులకు ధ్యానంపై శిక్షణ ఇచ్చి ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలు విద్యార్థులకు వివరించారు. శ్వాసమీద ధ్యాస అనే అంశాన్ని పిల్లలకు ప్రయోగాత్మకంగా చేయించారు. అలాగే యోగా డేను పురస్కరించుకుని సరస్వతి టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్‌గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ నందిని, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీష్‌రెడ్డి, ఇంఛార్జి నాగమల్లయ్య, జనార్ధన్, నవీన్, నాగరాజు, హరి పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన సభ

**అయిజ జూన్ 21 ప్రభాతవార్త:** వక్తలందరు వైద్య ఆరోగ్య శాఖలో వరలక్ష్మి చేసిన సేవలను కొనియాడుతున్నారని, కానీ ఆమెలో మరో కోణం భూతల్లికున్నంత సహనం ఏఎన్ఎం వరలక్ష్మి సొంతమని తాను వివరించాలని సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వరలక్ష్మి పదవి విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. 42 సంవత్సరాల క్రితం ఒకే రోజు తల్లిదండ్రులను ఇద్దరినీ పోగొట్టుకున్న స్థితిలో, ఒకవైపు తనవైపు తన సోదరుడు నక్సలైట్లలో ఉండడం, మరోవైపు ఒక అక్క ఒక తమ్ముడిని పోషించి పెద్దగా చేయాల్సిన బాధ్యత చిన్న వయసులో ఆమె భుజాన వేసు కుందన్నారు. కటిక దరిద్రంలోనూ ఆమె ఏనాడు ధైర్యా నికి కోల్పో కుండా ఇద్దరు సోదరులను ఒక అక్కను జీవన తీరాలకు చేర్చి చిరు నవ్వుతోనే తన జీవితాన్ని నెట్టకొచ్చిందన్నారు.తన దీన పరిస్థితి మరెవ్వరికీ రావొద్దు అనే ఉద్దేశంతో తన సన్నిత బంధువులకు కూడా తన శక్తి మేరకు సహాయాన్ని అందిస్తూ, ప్రతిఒక్కరికి తలలో నాలుక వలెమెలిగిందన్నారు.తన ప్రగాఢ కోరిక అయినతన కూతుర్ని డాక్టర్ చేయాలనే జీవిత ఆశయాన్ని సాధించింది అన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్‌కుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 21 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ పట్టణంలోని ఎస్సీ, బిసి బాలికల హాస్టల్‌లో పిల్లలకు అందించే ఆహారాన్ని తనిఖీ ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ తని ఖీ చేశారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమైనందున హాస్ట ల్స్‌లో నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.



## యోగా దినచర్యలో భాగం కావాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరి సబిత మాట్లాడుతూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, రోజా యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగాలో భాగమైన ధాన్యం, ఆసనాలు, ప్రాణాయామం వంటివి ఆచరించడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు శారీరక ఆరోగ్యం కూడా లభిస్తుందని గుర్తించిన అంతర్జాతీయ సమాజం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్స వంగా నిర్వహించుకోవడం భారతీయులందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మౌనిక, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీనిధి, యోగా గురువులు సుదర్శన్, యాదగిరి, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం



**భూత్పూర్,జూన్ 21,ప్రభాతవార్త:** పదవ అంతర్జాతీయ యోగా దినో త్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూత్పూర్ పీహెచ్‌సీలో యోగా డే నిర్వహించారు.యోగాలో ఆసుపత్రి ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్, యునాని వైద్యులు డాక్టర్ జహీరొద్దిన్,యోగా టీచర్ శిరీష,సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

500ల మందితో యోగాసనాలు


## జడ్చర్లలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**జడ్చర్ల,జూన్ 21 ప్రభాతవార్త:** ఫ్లై వాక్ అసోసియేషన్ జడ్చర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ అంతర్జాతీయ వేడుకలు ఆకట్టుకున్నాయి. దాదాపు ఐదు వందల మంది యోగ గురువులు, యోగ ప్రేమికులు, యువ కులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమం కన్నుల పండు వగా జరిగింది. యోగ గురువు సంజీవ్ గురూజీ యోగ వల్ల ఉపయో గాలు,యోగాసనాలు భారతదేశంలో యోగ ప్రాముఖ్యత గురించి వివరిస్తూ యోగాసనాలు వేస్తుంటే మిగతావారు ఆయన్ను అనుకరించారు. కుమార్‌గౌడ్‌నౌళీ, మధ్యనౌళి, ఉడ్యాన బంధం, ధనుర్ ఆసనం, మయూర ఆసనం చక్రాసనాలను వేశారు. రాజేందర్‌గౌడ్ శీర్షాసనం పద్మాసనాలు, యదీశ్వర్ సర్వాంగాసనం, హలాసనం, అలీమ్ గౌముఖ ఆసనం, మర్కట ఆసనాలు వేసి ఆకట్టుకున్నారు కార్యక్రమంలో ఫ్లై వాక్ అసోసియేషన్ అధ్యక్షులుకాల్వ రామ్‌రెడ్డి, జడ్పీవైస్‌ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య, తహసిల్దార్ సత్యనారాయణరెడ్డి,ఎంఈఓ మంజులాదేవి, డా. పెరుమాల్ల శ్రీనివాస్‌రెడ్డి, డా.శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులునిత్యానందం,డా. మధు సూదన్‌రెడ్డి, డా.శివకాంత్, లయన్స్ క్లబ్ జిల్లా సెక్రెటరీ దత్తుకుమార్, వార్డు కౌన్సిలర్ సతీష్‌కుమార్, కడమంచి చెన్నయ్య, గోనెల రాధాకృష్ణ, పీఈటీలు, యోగా సాధకులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# కొండేరులో రచయిత, కవి గాయకులకు ఘన సన్మానం

**ఇటిక్యాల,జూన్21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామం లోని శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్, కాంగ్రెస్ నాయకుడు పోతు రాజు సోమనాద్రి నివాసంలో శుక్రవారం రచయిత కవి గాయకులు రేంజర్ల రాజేష్, రేలారే మేడికొండ ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న మాస్ మల్లన్నలకు సోమనాద్రి ఘనంగా శాలువా పూలమాల లతో సన్మానం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుండి మండల పరిధి లోని కొండేరు గ్రామంలోని ట్రస్టు ఛైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సోమ నాద్రి ఇంటికి చేరుకున్నారు. వారిని ఆయన మర్యాదపూర్వకంగా ఆహ్వా నించారు.ఈ సందర్భంగా శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్ పోతురాజు సోమనాద్రి విదేశాలలో ఉంటూ సమాజం ప్రజాసేవ కోసం విదేశాల నుండి సొంత గడ్డ అయిన కొండేరు సొంత గ్రామానికి ఏడాది కిందట వచ్చారు.వచ్చిన నాటినుండి ఉమ్మడి మండలంలో పలు ప్రజాసేవ కార్య క్రమాలు చేస్తూ పేద వర్గాలను ఆదుకుంటున్నాడు. ఈ సందర్భంగా కవి, గాయకులు పోతురాజు సోమనాద్రిని అభినందించారు. అదేవిధంగా రచ



కొండేరులో కవి గాయకులను సన్మానించిన ట్రస్టు ఛైర్మన్ పోతురాజు సోమనాద్రి

యిత కవి, గాయకులు జిల్లాలోని పేరున్న పట్టుచీరల ప్రత్యేకతపై అలాగే ఇతర సామాజిక అంశాలపై కొంతసేపు పాటల రూపంలో పాడి వినిపిం చారు. కార్యక్రమంలో రవి, బీచుపల్లి, పోతురాజ్ అశోక్, తిమ్మప్పగౌడ్, లక్ష్మన్న, పెద్ద సవరన్న, కొండన్న, చిన్న ఈరన్న, ప్రతాప్, చిన్న సవా రన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

## టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,జూన్ 21 ప్రభాతవార్త:** మండలంలోని గుడిగండ్లలో శుక్రవారం టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద గోపూజ, మహిళలచే కుంకు మార్చన కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఉత్తరపల్లి రామాచార్యులు, బిజ్వార్ కృష్ణయ్య, వడ్ల నర్సింలు, వెంకటే శ్వర్‌రెడ్డి, నర్సి రెడ్డి, పూజారి కురుమాయ్య, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మందుగుండు సామాగ్రిని దొంగలించిన దొంగల పట్టివేత

**- రిమాండ్‌కు తరలింపు**



మందుగుండు దొంగలించిన దొంగలు

**వెల్దండ, జూన్ 21 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్ర సమీపంలోని కల్వకుర్తి రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర క్రషర్ మిషన్‌లో ఈ నెల 16వ తేదీ రాత్రి సమయంలో మందుగుండు సామాగ్రిని దొంగలించిన దొంగ లను పోలీసులు పట్టుకున్నారు. క్రషర్ మిషన్ సూపర్‌వైజర్ ఈదులపల్లి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా దొంగలను గుర్తించి పట్టుకొని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌ఐ రవిలు పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ నెల 16వ తేదీ రాత్రి క్రషర్ మిషన్ విద్ద జెలిటిన్‌స్టిక్స్, పూసలతో పాటు మందుగుండు సామాగ్రిని దొంగలించిన దొంగలను ఈ నెల 20న చెర్కూర్ గ్రామ సమీపంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంరాంనుతల గ్రామానికి చెందిన వరికుప్పల కుమార్,వరికుప్పల బాబు,వరికుప్పల యాదయ్య, వరికుప్పల నర్సిం హ్మలను అదుపులోకి తీసుకొని విచారించి వారి నుంచి 2వేల జెలిటిన్ స్టిక్స్,1000పూసలను స్వాధీనపర్చుకున్నామన్నారు.శుక్రవారం దొం గలనుకోర్టులో హాజరుపరిచిరిమాండ్‌కు తరలించామని సీఐ పేర్కొన్నారు.

## సీఎంను కలిసిన మాజీ సర్పంచ్



గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సీఎంను కోరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిమ్మినోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డి

**వెల్దండ, జూన్ 21 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిమ్మినోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డితో పాటు ఆయన తనయుడు శ్రీధర్‌రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు.గ్రామాభివృద్ధితో పాటు మండలాభివృద్ధికి ప్రత్యేక నిధు లు కేటాయించి అభివృద్ధి పర్చాలని సీఎంను కోరినట్లు వారు తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి వెల్దండ మండలాభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారని మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డి తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి రూ.60వేల డిపాజిట్ అందజేత



**వెల్దండ, జూన్21 ప్రభాతవార్త:** తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు బైక్ మెకానిక్ నార్లకంటి పాండు మృతి చెందడంతో 10వ తరగతి స్నేహితులందరు అండగా నిలిచారు. తోటి స్నేహితులదరు తమకు తోచిన విధంగా డబ్బులు జమ చేసి శుక్రవారం పోస్టాఫీస్‌లో పాండు కుమార్తె పేరిట రూ.60వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి డిపాజిట్ పత్రాన్ని అందించారు.కార్యక్రమంలో వెల్దండ రవీంద్రాచారి,మట్ట వేణు గౌడ్,తోట సురేష్, వంశీ, రేవల్లి శ్రీనివాస్, రమేష్‌చారి, కానుగుల శ్రీని వాస్, వెంకటయ్య, లింగమయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలి



**వెల్దండ, జూన్ 21 ప్రభాతవార్త:** నీట్ మెడికల్ కోర్సు ప్రవేశ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం నిర్వహించిన పరీక్షపై అనుమానాలు ఉన్నాయని, పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితంతో చెలగాటమాడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య,మట్టవెంకటయ్యగౌడ్, రషీద్, శ్రీనివాస యాదవ్,ఎర్రశ్రీను ముదిరాజ్,గోపాల్‌నాయక్, రామచంద్రయ్య, విమల్ నాయక్,కృపానందం, శివ, తిరుపతిరెడ్డి, కాదూరాం ఉన్నారు.

## 23న వందేమాతరం ప్రతిభ అవార్డుల ప్రదానం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాలలో పదవ తరగతి 2023,24 సంవత్సరపు ఫలితాల ఆధారంగా మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాన్ని ఈ ఆదివారం మహబూబ్‌నగర్‌లోని అన్నపూర్ణ గార్డెన్‌లో ఉంటుందని కార్యక్రమ నిర్వాహకుడు రవిందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిభా పురస్కారాలకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారని అదేవిధంగా వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవిందర్, డా. జగన్, గ్రీన్‌కోర్ రెవ ల్యూషన్ వ్యవస్థాపకులు లీలా లక్ష్మారెడ్డి, దేశాయి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఏజీ హాజరవుతారని తెలిపారు.

# అదనపు గదులకై నిధులు

మొదటి పేజీ తరువాయి భాగం..

అనుకొని ఉన్న స్థలం పరి శీలించారు. అనంతరం మల్లు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కొరత లేకుండా అప్లికేషన్ చేసుకున్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇచ్చి ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఇవ్వాలని పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యా యుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకుడు గంజిపేట్ శంకర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మహ్మద్ ఇసాక్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు , నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నరు.

**ఐటిఐ కళాశాల పెండింగ్ పనుల పై అరా తీసిన నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి**

గద్వాల మండల పరిధిలోని శెట్టి ఆత్మకూరు గ్రామ సమీపంలో నూతన నిర్మిస్తున్న ఐటిఐ కళాశాలను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య తో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి పశీలించారు. ఐటిఐ కళాశాల అధికారంతో మాట్లాడుతూ పెండింగ్ పనుల పై వివరాలు అడిగి తెలుసుకుని, అక్కడి నుంచి చరవాణి ద్వారా సంప్రదించగా ఆర్.అండ్.బి ఎస్సీ మహబూబ్ నగర్ తో వివరణ ఇస్తూ గతంలో పనులకు కాంట్రాక్టర్ నిర్మించిన పనులను మధ్యలో వదిలి పెట్టి అధికారులు ఎంపి దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో పెండింగ్ పనుల పై పూర్తి వివరాలు తెలొయజేయాలని సంబధిత శాఖతో మాట్లాడి పెండింగ్ పనులకు పూర్తి చేసేందుకు గాను రీ టెండర్లు జారీ చేసి పనులు పూర్తి కావడానికి కృషి చేస్తామన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఐటిఐ కళాశాల అధికారులు ఉన్నారు.

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు





మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు

మొదటి పేజీ తరువాయి భాగం..

వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాల న్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 పరీక్షలు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీ సర్ నియామక రాత పరీక్షలో నిర్ణీత తేదీలలో ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గం.లనుంచి సాయంత్రం 5 గం.లవరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. అభ్యర్థులు క్యాలికులేటర్లు, గణిత పట్టికలు, లాగ్‌బుక్‌లు, పేజర్లు, సెల్ ఫోన్‌లు, టాబ్లెడ్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్ బ్యాగ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్,చార్ట్‌లు, లూజ్ షీట్‌లు తీసుకురావడానికి అనుమతించరని లేదా ఏదైనా ఇతర గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ సాధనాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై కలిగి ఉండడం వలన పరీక్షకు అభ్యర్థిత్వం చెల్లుబాటు కాకుండా పోతుందని, అభ్యర్థి చెప్పులు మాత్రమే ధరించాలని, బూట్లు ధరించి రావద్దని ఆమె సూచించారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలకు ఉదయం సెషన్‌కు ఉదయం 8.30 గం.ల నుండి గుర్తింపు, ధృవీకరణ అనుమతించడం జరుగుతుందని వారికి కేటాయించిన పరీక్ష హాల్‌లో బయోమెట్రిక్ సంగ్ర హిస్తారని, అభ్యర్థులెవరూ బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా బయోమెట్రిక్ సంగ్రహించే వరకు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు. పరీక్ష హాల్ లోపల చెక్ ఇన్ విధానంలో బయోమెట్రిక్ సమాచారం, అతని/ ఆమె ఫోటో, అభ్యర్థుల ఎడమ చేతి బొటన వేలి ముద్ర ఉంటాయని అభ్య ర్థులు తమ చేతులు/ కాళ్లపై మెహందీ, ఇంక్, టాటూలు మొదలైన ఎలాంటి బాహ్య మెటీరియల్‌ను అప్లై చేయవద్దని సూచించారు.పరీక్షలు సాఫీగాకొనసాగేలాచీఫ్ సూపరింటెండెంట్‌లతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్టు మెంటల్ అధికారులు, గుర్తింపు అధికారులు టిజిపి ఎస్‌సి జారీ చేసిన నిబం ధనలు పాటించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకుని విధులు బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు. డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షాకేంద్రాలను సందర్శించిచీఫ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి పరీక్షా కేంద్రాలోని పరీక్ష గదులలో సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, సీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులను చెకింగ్, హాల్ టికెట్ పరిశీలనకు గుర్తింపు అధికారులు తగినఏర్పాట్లు చేయాలని, మహిళా అభ్యర్థుల చెకింగ్‌కు ప్రత్యేకంగా మహిళలను ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలని, పరీక్షల నిర్వహణ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగిఉండాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.రాబోవు రోజుల్లో వర్షకాలం ఉండటం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండా లని పలు సూచనలు చేశారు. ప్రజలు వైద్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని, పోలీస్ విభా గం కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతి ఒక్కరికి మెరు గైన వైద్యం అందే విధంగా కృషి చేద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీని జెఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. వైద్య శిబిరంలో దాదాపుగా 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కావాల్సిన వారికి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- యోగా దినచర్యలో భాగం కావాలి...
- డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరి జి.సబిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరి సబిత మాట్లాడుతూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, రోజా యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగాలో భాగమైన ధాన్యం, ఆసనాలు, ప్రాణాయామం వంటివి ఆచరించడం ద్వారా మానసిక ప్రశాంతతోపాటు శారీరక ఆరోగ్యం కూడా లభిస్తుందని గుర్తించిన అంతర్జాతీయ సమాజం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించుకోవడం భారతీయులందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మౌనిక, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీనిధి, యోగాగురువులు సుదర్శన్, యాదగిరి, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.



యోగా చేస్తున్న దృశ్యం

# మూతపడ్డ వే సైడ్ మార్కెట్

- రాష్టంలోని మొదటి వే సైడ్ మార్కెట్
- సకల సదుపాయాలు ఉన్న వినియోగంలోకి రాలేదు!
- కోట్ల రూపాయల నిర్మాణం వృథా
- తీగల బారిన పట్టించుకోని అధికారులు



తీగలు పారిన వే సైడ్ మార్కెట్

**వనపర్తి ప్రతినిధి జూన్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెబ్బేర్ వెళ్లే రహదారి మర్రికుంట ప్రాంత సమీపంలో అడవి శాఖ భూమిలో వై సైడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టారు. ప్రజలకు, ప్రొద్దున్నే మార్నింగ్ వాక్ వెళ్లే కురక్షలకు, రోడ్డు పొడవు పోయే వాహనదారులు, రైతులు నేరుగా వచ్చి అమ్ముకునే విధంగా కూరగాయాలు పండ్లు వ్యవపాయ ఉత్పత్తుల విక్రయించేలా వై సైడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టారు.

**రాష్టంలో మొదటి వే సైడ్ మార్కెట్...** తెలంగాణ రాష్ట్రంలో తొలి వే సైడ్ మార్కెట్ వనపర్తిలో 3.40 కోట్లతో సిజంట కంపెనీ సహకారంతో నిర్మాణం చేపట్టారు. కార్పొరేట్ స్థాయిలో సకల సౌకర్యాలతో నిర్మాణం జరిగింది.రైతులకు ప్రయోజనకంగా ఉండేలా వీటిని నిర్మాణం చేపడుతున్నాం అని మాజీ మంత్రి వనపర్తిలో మొదటి మార్కెట్ అని గతంలో చెప్పడం జరిగింది. దేశంలోనే నూతన అందర్ని ఆకర్షిస్తుంది అని చాలా మంది సంతోషపడ్డారు. రైతులకు పండించిన కూరగాయలను మార్కెటింగ్ చేసుకోవడానికి పోతే దళారుల బాధలు తప్పట్లేదు,అమ్మడానికి పోతే తక్కువగా అడుగుతుంటారు కొనడానికి పోతే ఎక్కువ ధరకు అమ్ముతున్నారు అనే ఉద్దేశంతో, రైతులు పండించిన కూరగాయలు స్వేచ్ఛగా దళారులు లేకుండా స్వేచ్ఛగా అమ్ముకోవాలి మార్కెట్ ఉద్దేశంతో వే సైడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. రైతులు పండించిన పంటలు నేరుగా కొనుగోలుదారునికి అమ్మడంతో లాభాలు అర్జిస్తారు, రైతులు తాజా కూరగాయలు పండ్లు, వ్యవసాయ త్పత్తులు అన్ని రకాలుగా దొరికే విధంగా వై సైడ్ మార్కెట్ ఏర్పాటు చేశారు. కొనుగోలుదారులు ఈ మార్కెట్‌కి వచ్చి తక్కువ దరకే తాజా కూరగాయలు కొనుగోలు చేసుకోవచ్చు అంతేకాకుండా పూలు, పండ్లు ఇతరత్రా ఉత్పత్తులను కూడా విక్రయించేలా ప్లాట్ ఫామ్‌లు ఏర్పాటు చేశారు.

**మూతపడ్డ వే సైడ్ మార్కెట్...** రైతులకు వినియోగదారులకు, వినియోగంలోకి రాకపోవడంతో మూతపడిపోయింది. మార్కెట్ గేటు మీద తీగలు పారుతున్నాయి, మున్సిపాలిటీ, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో దానిని పట్టించుకోవడంతో రోజువారిగా అసంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి అధికారులను సైడ్ మార్కెట్ పట్టించుకోని వినియోగంలోకి తీసుకురావాలి ప్రజలు, వ్యాపారస్తులు రైతులు కోరుకుంటున్నారు.

**రైతులకు వినియోగంలోకి తెస్తాం**



రైతులకు అందుబాటులోకి వచ్చే విధంగా వే సైడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకొచ్చి రైతులు నేరుగా అమ్ముకునే విధంగా అధికారులతో మాట్లాడి, అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కరించి వనపర్తి పట్టణ ప్రజలకు, రోడ్డు ద్వారా పోయే బాటసారిలకు ఉపయోగపడే విధంగా త్వరగతినా పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపడతాం.

**- పూర్ణచందర్, మున్సిపల్ కమిషనర్, వనపర్తి**

# నిద్రావస్థలో పోలీసులు

- పోలీసుల గస్తి లేకపోవడంతోనే దొంగతనాలు జరుగుతున్నాయి..
- భవిష్యత్తులో ఇదే మాదిరిగా దొంగతనాలు జరిగితే ఉద్యమానికి సిద్ధం
- దొంగతనం అయిన ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి జూన్ 21 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని వేదనగర్ కాలనీలో గురువారం రోజు పట్టపగలు జరిగిన దొంగతనం రాత్రి బాధితులు చూసుకొని పోలీసుకు ఫిర్యాదు చేయగా ఉదయం వరకు పోలీసులు రాకపోవడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు నంద్యాలకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చేసరికి దొంగతనం జరిగినట్టు బాధితులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఇంట్లో ఉన్న దాదాపుగా 30 తులాల బంగారం, మూడు లక్షల 50 వేలు రూపాయల నగదు దొంగతనం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వెంటనే వారి ఇంటికి వెళ్లి దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించి ఓదార్చడం జరిగింది. దొంగతనం జరిగిన ఇంటిదగ్గర పోలీస్ అధికారి సి.ఐ తో ఎమ్మెల్యే మాట్లాడడం జరిగింది. పోలీస్ లు ఏమి చేస్తున్నారని గద్వాలలో రోజురోజుకు దొంగతానాలు జోరుగా జరుగుతున్నాయి అని ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసు వ్యవస్థ నిద్రపోతుంది అని హెచ్చరించారు. వెంటనే ఈ దొంగతానాల పైన చర్యలు తీసుకొని ప్రత్యేకమైన పోలీసులను ఏర్పాటు చేసి రాత్రిపూట భద్రత పెంచాలని ఎమ్మెల్యే సూచించారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ...** గద్వాల నియోజకవర్గంలో రాష్టంలో ఎక్కడ లేని విధంగా రోజురోజుకు దొంగతానాలు పెరిగిపోతున్నాయన్నారు. పోలీస్ అధికారులు అప్రమత్తం వల్లనే వారు విమర్శిస్తున్న తీరు వలనే ఇంత దొంగతానాలు జరుగుతున్నా కూడా పోలీసులు నిద్రపోతున్నారన్నారు. ఇప్పటికి దాదాపుగా రెండు మూడు నెలల నుంచి గద్వాల పట్టణంలోని గాని గద్వాల నియోజకవర్గంలో గాని దాదాపుగా 200 వరకు బంగారం దొంగతనం జరిగిందని తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గద్వాల నియోజకవర్గంలో ఎలాంటి దొంగతానాలు లేకుండా శాంతిభద్రతలు కాపాడుతూ పోలీస్ వ్యవస్థ పనిచేసేది, కానీ ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజురోజుకు దొంగతానాలు పెరిగిపోతున్నాయన్నారు. రెండు నెలల కింద ఒక ఫంక్షన్ హాల్‌లో దాదాపుగా 25 తులాల బంగారం మాయమైందని, అదేవిధంగా ఒక వ్యాపారి ఇంట్లో నాలుగు లక్షల రూపాయలు మాయమైనవి అని ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. గద్వాల పట్టణమే కాకుండా ధరూర్ మండలంలో గట్టుమండలాలలో కూడాదొంగతానాలు విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఇంత జరుగుతున్న ప్రజలు కష్టపడి సంపాదించుకున్న దాచుకున్న రూపాయలను దొంగలపాలు అవుతుందని, ప్రజలను రక్షించలేని రక్షణ భద్రత కల్పించలేని పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తుంది అని ఇంత ఆసమర్ధమైన పోలీస్ వ్యవస్థ ఉన్నది అని సూచించారు. గద్వాల పట్టణంలోని నేను సొంత ఖర్చులతో దాదాపుగా 30 లక్షలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దానిని ఉపయోగంలో పనిచేస్తున్నాయా లేవా అని పోలీసులు పట్టించుకోవడం లేదు అని అన్నారు. గద్వాలలో ఇంత దొంగతానాలు జరుగుతున్నాయని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీకి, డీఎస్పికి నా లెటర్ ద్వారా కంప్లైంట్ కూడా చేయడం జరిగిందని, ఇంతవరకు ఎలాంటి స్పందన లేకపోయిందన్నారు. ఇదేవిధంగా భవిష్యత్తులో జరిగితే రాష్ట్ర పోలీస్ అధికారి డిజిపి కి కంప్లైంట్ చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అదే విధంగా ఈవిషయాన్ని పై త్వరలో జరగబోయే అసెంబ్లీలో మాట్లాడుతాము అని అన్నారు భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మరొక్కసారి దొంగతానాలు జరిగితే ప్రజల కోసం ఎంత దూరమైనా పోరాటానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, షుకుర్, గద్వాల టౌన్ పార్టీ అద్యక్షులు గోవిందు ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, రిజ్వాన్,మోబీన్, విజయ్, వీరేష్, శ్రీనివాస్, రామచంద్రుడు, ప్రదీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యోగాతోనే మానసిక పరిపక్వత

**- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 21 ప్రభాతవార్త:** యోగాతో మానసిక పరిపక్వత రావడమే కాకుండా శారీరక ఆరోగ్యం, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ నూతన సమీకృత కార్యాలయ సముదాయ ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హజరై జ్యోతి ప్రజ్వలన చేసి సామూహిక యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగా వల్ల బుద్ధి, పనిచేసే సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. యోగా ప్రాముఖ్యతను గుర్తించిన అనేక కార్పొరేట్ సంస్థలు దానిని తప్పనిసరి చేశాయని తెలిపారు. ప్రతి మనిషి ఆరోగ్యం అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు తప్పనిసరిగా కేటాయించాలన్నారు. ప్రతి రోజు యోగా చేయడం వల్ల శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యంగా శరరీం యాక్టివ్‌గా ఉండటమే కాకుండా ఫిట్‌గా తయారవుతుందన్నారు.యోగా మానసిక ఆరోగ్యానికి, శరీర ధృడత్వానికి ఎంతో సహాయ పడుతుందని, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలతో బాధపడేవారు, తరచుగా పొట్ట సమస్యలతో ఇబ్బంది పడేవారు తప్పకుండా యోగాసానాలు వేయాలన్నారు. ఇలా చేయడం వల్ల సులభంగా ఉపశమనం లభిస్తుందన్నారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి హజరైన జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామావు, డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయుష్ వైద్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




యోగా చేస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

## సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి

**కొల్లాపూర్, జూన్ 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం, మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళపై జరిగిన అమానవీయ ఘటనపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళను అర్ధరాత్రి కాళ్లు, చేతులు కట్టేసి కంట్లో కారం చల్లి ప్రైవేట్ భాగాలపై డీజిల్ పోసి కాల్చి వైనం నేడు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజు ఏదో ప్రాంలో ఏదో మూలన జరుగుతూ ఉన్నా పోలీస్ యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని వారు ఈ సందర్భంగా అన్నారు. పోలీసు వ్యవస్థ గ్రామాలలో తిరుగుతూ మహిళా చట్టాలు ఇతర అంశాలపై పోలీసులు ప్రజల్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో రోజుకు ఒక్కసారైనా పోలీస్ పెట్రోలింగ్ తిరిగే పరిస్థితి లేదన్నారు.అదేవిధంగా ఆ బాధిత మహిళ కుటుంబానికి ప్రభుత్వం 10 ఎకరాల భూమి ఇవ్వాలని, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళపై జరిగిన పాశవిక దాడిని ఖండించి విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉండాలని ఇలాంటి పాశవిక దాడులకు, అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండల కార్యదర్శి బి. శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. తారసింగ్, సిపిఎంపార్టీ మండల కమిటి సభ్యులు లలితమ్మ, ఎండి సలీం, బాలకిరణ్‌కుమార్, ముంతాజ్ అలీ, నాయకులు జల్లాపురం సురెందర్ బత్తిని,రాజు, రాముడు,అంజినాయక్, బాలస్వామి, రమణ, చిరంజీవి పాల్గొన్నారు.

# పట్టణంలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**కల్వకుర్తిటౌన్, జూన్21, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎలాంటి నెంబరు ఫీట్లు లేని అంపూర్తిగా నెంబరు ప్లేట్లు కలిగిన వాహనాలను, మైనర్ డ్రైవింగ్ చేస్తున్నటువంటి వాహనాలను స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేసినట్ల ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. తనిఖీలో పోలీసులు 20 వాహనాలను అదుపులోకి తీసుకొని వాటిపై చలాన్‌లు విధించి సరైనటువంటి వాహన నెంబర్ ప్లేట్లను వాహనాలకు పెట్టుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహన తనిఖీలో కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్ఐలు మాధవరెడ్డి, రాంచందర్‌జీ, పోలీస్ సిబ్బంది, స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో ఎవరైన ఎలాంటి నెంబరు ప్లేట్లు లేని వాహనాలను అదే విధంగా మైనర్ డ్రైవింగ్ చేస్తున్నటు వంటి వాహనాలను, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నటువంటి వాహ నాలను అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కల్వకుర్తి, జూన్ 21, ప్రభాతవార్త:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని కల్వకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్ర మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీలు సాధారణ కాన్పులు అవ్వడానికి ఉపయోగపడే అసనాలను ఆయుష్ విభాగ వైద్యులు డాక్టర్లు స్వర్ణలత, యశోధ, పాండురంగలు పాల్గొని చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు శివరాం మాట్లాడుతూ... యోగా వల్ల మానసిక ప్రశాంతత, బుద్ధి బలం పెరుగుతుందని అన్నారు.ఏదైనా విషయంపట్ల ఖచ్చితమైన ఆలోచన చేసే అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆయుష్షు వృద్ధి చెందుతుందన్నారు. యోగాతో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అమిస్తాపూర్‌లో విద్యార్థిని ఆత్మహత్య

**భూత్పూర్,జూన్ 21,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ పరిధిలోని అమిస్తాపూర్‌కు చెందిన కుర్వ కెంద్యాల చైతన్య(16) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం చైతన్య మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఏరియాలో ఉన్న గాంధీరోడ్ హైస్కూల్‌లో పదో తరగతి చదివి పరీక్షలు పెయిల్ అయింది.పదో తరగతి తప్పానని బాధపడుతూ ఈ నెల 20న ఇంట్లో ఎవరు లేనిది చూసి ఇంటి దూలానికి చీరతో ఉరివేసుకుని మృతిచెందినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మృతురాలి తల్లి కెంద్యాల సత్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# తాటికొండలో యువతి అదృశ్యం

**భూత్పూర్,జూన్ 21,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన టంకర లక్ష్మి(19) ఇంట్లో ఎవరికి చెప్పకుండా గురువారం నుంచి ఇంటి నుంచి వెళ్లిపోయిందని,లక్ష్మి తల్లి టంకరి నాగమ్మ భూత్పూర్ పీఎస్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు.సదరు లక్ష్మి తాటికొండ హైస్కూల్‌లో మెమో తెస్తానని చెప్పి తండ్రి రాములుకు చెప్పి ఇంటి నుంచి వెళ్లి ఇంతవరకు ఇంటికి రాలేదని నాగమ్మ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# లారీలో పశువుల తరలింపు : కేసు నమోదు

**రాజాపూర్, జూన్ 21 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుండి జడ్చర్ల వైపు గురువారం రాత్రి 10 గం.ల తర్వాత ఓ లారీలో అక్రమంగా పశువులను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు లారీని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని రాజాపూర్ ఎస్సై రవినాయక్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు రాజాపూర్ చౌరస్తాలో కొంతమంది పబ్లిక్ ఒక లారీని ఆపి న్యూసెన్స్ చేస్తున్నారన్న సమాచారం రాగా పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని ఆ లారీని పరిశీలించగా అందులో 31 ఎద్దులు ఉన్నాయన్నారు. వెంటనే లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎద్దులు తీసుకోబోతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎద్దులను గోశాలకు పంపినట్లు ఆయన తెలిపారు. లారీని ఆపి లారీ డ్రైవర్‌పై చేయి వేసుకుని నిర్భందించిన ఆకతాయి వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తే కఠినచర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై రవినాయక్ హెచ్చరించారు.